# తప్పుడు కుల ధృవీకరణ పత్రాలపై విచారణ చేసిన జేసి

**- మీకు ఎరుకలి బాష వస్తుందా అంటూ ప్రశ్నించిన జేసి**

**నంద్యాల విద్య, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో తప్పుడు కులదృవీరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న ఎంఇఒ జానకీరామ్, ఎస్ఐ వెంకట నాగచిరంజీవి, టీచర్లు గోవిందరాజులు, శ్యాంబాబు, ఇంజనీరు జనార్ధన్, అటెండరు అంబన్న వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారిపై తప్పుడు కులదృవీకరణ పత్రాలు పొందారని బహుజన టీచర్సు ఫెడరేషన్ అధ్యక్షులు సతీష్‌కుకుమార్ లోకాయుక్తలో ఫిర్యాదుచేశారు. ఈఫిర్యాదు మేరకు శనివారం జిల్లా జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య కలెక్టరు కార్యాలయలో విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా మేదరి కులం వారైన జనార్థన్, గోవిందరాజులు ఎరుకలి సర్టిపికెటు పొంది ఉద్యోగం పొందారు. వీరిని పిలిచి మీకు ఎరుకలి బాష వస్తుందా అని ప్రశ్నించారు. తమకు రాదని తమబంధువులు, పూర్వికులు ఏవరు లేరని చెప్పడం విశేషం. జానకీరామ్, వెంకటనాగ చిరంజీవులను మీరు తోటబలిజ కులం ఓసి కులం కదా బిసిగా సర్టిఫికెటు పొందడం తప్పుకదా అని ప్రశ్నించారు. తమ బంధువులందరు బిసిలుగా ఉన్నామని చెప్పారు. జానకీరామ్‌ను ప్రశ్నిస్తు కూతురు వివాహం తోటబలిజకు చెందిన ఓసి కులానికి ఇచా ్చరు కదా అల్లుడు ఓసి, మామ బిసి ఎలా అవుతారని ప్రశ్నించారు. తోటబలిజ కులాల సర్టిఫికెట్లు అన్నియు విచారణ చేసి రిపోర్టు ఇవ్వాలని ఆత్మకూరు ఆర్డీఓను అదేశించారు. శ్యాంబాబు విషయంలో మీ భార్య వయసు నీ వయసుకు 20 సంవత ్సరాలు తేడా ఉంది ఎలా రెండు విధాలుగా సర్టిఫికెట్లు ఉన్నాయి అని ప్రశ్నించారు. ఈవిషయం హైకోర్టులో ఉందని తన భార్యకు తనకు వ్యక్తిగత సమస్యల వల్ల తప్పుడు ఫిర్యాదుచేశారని చెప్పారు. అందరి స్టెటిమెంట్లను రికార్డుచేసి నవంబరు 18న మరోమారు విచారణకు హాజరుకావాలని అదేశించారు. అటెండరు అంబన్న గైర్హాజరయ్యారు.

# ఎల్ఇడీ బల్బు బిల్లుల్లో.. ఓ ఇంజనీరింగ్ అధికారి చేతివాటం




**- రూ. 1.16 కోట్ల బిల్లులను మాఫీచేసే యత్నం**
**- అధికారపార్టీ అండదండలు**
**- నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి లీలలు**

**నంద్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల మున్సి పల్ కార్యాలయంలో ఏమిజరిగినా ఒక వింతగా ఉంటుంది. గతంలో రూ.23 వేలు సచివాలయ ఉద్యోగులు నుంచి వసూలు చేశారని నలు గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. టౌన్ ప్లానింగ్‌లో రూ.10 లక్షల అవినీతి జరిగిందని ఓ న్యాయ వాది ఇచ్చిన ఫిర్యాదు బుట్టదాఖలయింది. విచారణ లేదు. ఈనాడు నంద్యాల మున్సి పల్ కార్యాల యంలో ఎల్ఇడి బల్బుల బిల్లుల్లో ఓ ఇంజనీరింగ్ అధికారి చేతివాటం చేసి రూ.1.16 కోట్ల పెనాల్టీ బిల్లులను మాఫీచేసే యత్నం చేశారని కమిషనర్‌కు తెలియకుండా బిల్లులను మాయం చేసినట్లు ఓ వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేసో ్తంది. వివరాల మేరకు మున్సి పల్ కార్యాలయంలో 2016 నుంచి 2021 వరకు మంజూరు చేసిన బిల్లుల్లో ఈమాయ జరిగినట్లు తెలుసో ్తంది. ప్రభుత్వ మున్సి పాలిటి అదాయనికి గండికొడుతూ చక్రం తిప్పుతున్న ఆ ఇంజనీరింగ్ కింగ్ మున్సి పాలిటిలో పాతుకుపోయిన ఫెవికాల్ వీరులుగా అంటుంటారు. మున్సి పల్ కార్యాలయంలో ఈయన ఒక అధికారి మాత్రమే కాదు. ఒక బిగ్‌బాస్ కారా ్యలయంలో ఈయన అనుమతిలేనిదే ఏ ఫైలు కదలదు. రాజకీయ పలుకుబడితో ట్రాన్స్ ఫర్ కూడ రాకుండా చేసుకున్న బడా పలుకుడి ఉన్న ఓ అధికారి ఈయన తెరవెనకనుండి పాలించే పురపాలికుడని చెబుతుంటారు. ఆయన నిర్ణయానికి ఎదురేలేదు. ఆయనకు చెప్పకుండా ఏది చేయకూడదని హుకుం జారీచేస్తుంటారు. కార్యాలయంలోని ఉన్నతాధికారులతో పాటు అందరిని తమ అధీనంలో పెట్టుకున ్న నియంత అని అక్కడి ఉదో ్యగస్థులు అంటుంటారు. ఐదు నెలల క్రితం జరిగిన సామాన్య బదిలీల్లో తమకు అనుకూలంగా బదిలీని మార్చుకున్నారని చెబుతుంటారు.

## ఉద్యోగాలిప్పిస్తామంటూ మోసం....

**కర్నూలు క్రైమ్, అక్టోబర్, 29, ప్రభాతవార్త :** -తమ పిల్లలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నగరంలోని ఓ సంస్థ నిర్వాహకులు నజీర్ కురువ నాగరాజులు లక్షలాది రూపాయలు తమ నుంచి వసూలు చేశారని బాధిత మహిళలు సంస్థ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు హసినా లక్ష్మీదేవి కళావతి పద్మావతి ఆర్ లక్ష్మీ రజినిలు మాట్లాడుతూ సంస్థ నిర్వాహకులు నజీర్ మరో ఇద్దరు తమ నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో జాబ్‌లు ఇప్పిస్తామంటూ సంవత్స రం క్రితం డబ్బులు వసూలు చేశారని అయితే ఇంతవరకు స్పందించడం లేదని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫోన్ చేసిన సమాదానం చెప్పడం లేదని దాటువేసే ధోరణిలో ఉన్నారని ఆరోపించారు. డబ్బులు తిరిగి చెల్లించాలని కోరినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పోలీసు అధికారులు తమ న్యాయం చేసి బాధ్యుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.




## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే సాధ్యం..

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన
- బాణసంచాతో ఆహ్వానం పలికిన కరివేముల గ్రామస్తులు
- చిన్నారికి మద్యాహ్న భోజనం తినిపించిన మంత్రి
- గ్రామాభివృద్ధికి రూ.10లక్షలు మంజూరు

2లో



**దేవనకొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా అరులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అనా ్నరు. గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం మండలంలోని కరివేముల గ్రామంలో మంత్రి జయరాం, సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీనివాసులు, వీరేష్ నేతృత్వంలో బాణసంచా పేలుస్తూ, పూలమాలలతో గ్రామప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనం పరిశీలించి ఒక చిన్నారికి గోరుముద్దలు తినిపించారు. మనబడి నాడు-నేడు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాసేపు చిన్నారులతో ముచ్చటించి మద్యాహ్న భోజనం తనిఖీ చేశారు. గుడ్డు, చిక్కి మెనూప్రకారం అందుతున్నాయా..లేదా.. అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం సందర్శించి సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్బంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలో రైతుల యొక్క రైతుభరోసా, పంటల భీమా వివరాల గురించి ఆరా తీశారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పశువులకు తెగలు రాకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాధాన్య భవనాలైన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సా ర్ హెల్త్ క్లినిక్ భవనాల పనులు నిర్ణీత గడువులకు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. అనంతరం మంత్రి జయరాం డిజిటల్ అసిస్టెంట్‌తో కలిసి గ్రామంలో సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సా ర్ భీమా ద్వారా మరణించిన కుటుంబానికి ఇప్పటివరకు ఎంతమందికి అందించారు..ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటి గురించి ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే ఆ కుటుంబాలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం రైతులకు ప్రభుత్వం అందించిన రాయితీ వేరుశనగ విత్తనాలను గ్రామ సచివాలయ కార్యాలయం నందు రైతులకు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తదనంతరం మంత్రి బిపి చెకప్ చేయించుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి లబ్ది గురించి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారుంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, వాలంటరీలు, సిబ్బందికి సూచించారు. సిసి రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలతో పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్‌సి కాలనీలో పర్యటిస్తుండగా కొందరు తాగునీటి సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే మంత్రి స్పందించి తాగునీటి కోసం రూ.5లక్షలు మంజూరు చేశారు. వెంటనే ప్రణాళికలు సిద్దం చేసి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామానికి చెందిన సిద్ద రామప్ప ఇంటిని సందర్శించగా ప్రభుత్వం అందించిన సంక్షేమం వివరాల గురించి అడుగగా సిద్ద రామప్ప మాట్లాడుతూ నాకుఆరోగ్యం బాలేనప్పుడు ఆసుపత్రికి వెళ్లి చూపిస్తే వారు గుండె ఆపరేషన్ చేయాలని చెప్పి ఇందుకు రూ.5లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. నా దగ్గర అంత స్తోమత లేనప్పుడు ప్రభుత ్వం అందించిన వైఎస్సా ర్ ఆరోగ్యశ్రీ ద్వారానే నాకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరిగిందననా ్నరు. నా జీవితంలో ప్రభుత్వం చేసిన మేలు ఎంతో గొప్పది అన్నారు. ఈరమ్మ అనే లబ్దిదారు ఇంటిని సందర్శించగా అవ్వ నీకు పెన్షన్ వస్తుందా లేదా అని అడుగగా అవ్వ మాట్లాడుతూ నాకు ముగ్గురు కుమారులు ఉన్నారు ఒక్కరు కూడ సరిగా చూసుకోవడం లేదని కానీ సొంత కుమారుల కన్న ఎక్కువగా జగనన్న చూసుకుంటున్నాడు ప్రతి నెలా 1వ తేదీన పొద్దుపొడవక ముందే వాలంటరీ ద్వార గుమ్మం వద్దకే పించన్ ఇస్తున్నారు.

## ఓపెన్‌హౌస్ అయుధాల ప్రదర్శన

**- సమాజ రక్షణకు అహర్నిషలు**
**- పోలీస్‌శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి**





**నంద్యాల క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** పోలీస్ అవమరవీరుల వారోత్స వాలను పురష్కరించుకొని 21 నుంచి 31వ తేది వరకు నిర వ్హించే కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఓపెన్‌హౌస్ అయుధాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుతున్న కాలంలో పోలీస్ వార పాత్ర, మహిళల భద్రత అనే అంశాలపై జిల్లా పోలీస్‌లు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించి వాటి ఉపయోగం గురించి విపులంగా వివరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఓపెన్‌హౌస్ అయుధాల ప్రదర్శన కార్యక్రమం ప్రతిఏటా అక్టోబరు 21న పోలీస్ అవరవీరుల వారోత్స వాలను పురష్కరించుకొని జరపడం జరుగుతుందని తెలిపారు. పోలీసులు అనునిత్యం విధి నిర్వహణలో ఉపయోగించే అయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వాటిని పోలీస్‌వారు ఏ సందర్భంలో ఎలా అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వీటిని అయుధాలుగా పరిగణించకూడదని పోలీస్ అత్మరక్షణ కొరకై వాడే పరికరాలుగా చూడాలన్నారు. సహజంగా పోలీసులు అతిక్లిష్టమైన పరిస్థితుల్లో తప్ప ఈ అయుధాలను వాడరన్నారు. అయుధాలు ఎలా పనిచేస్తాయో తెలుపుతూ విహెచ్‌ఎఫ్‌సెట్ గురించి వివరించారు. అది ఎలా పనిచేస్తుంది అని కం ట్రోల్ వారితో మాటా ్లడి పనిచేయు విధానాన్ని వివరించారు. వాటివల్ల ఉపయోగాల గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో అయుదాలను ఎలా వాడుతారో కూడ వివరించారు. సమాజ రక్షణ కోసం విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అహర్నిషలు శ్రమించి ఎందరో త్యాగధనులుగా మిగిలిపోయారని ఎన్నటికి మరవరాదని గుర్తుచేశారు. అసులుబాసిన పోలీసులు ఫలితమే మనమందరం అనుభవిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని గురువుల యొక్క అశీస్సు లతో బాగ చదువుకొని నచ్చిన విభాగాల్లో ఉద్యోగంలో చేరాలి తల్లిదండ్రులకు, విద్యనిచ్చిన గురువులకు ఆనందం కలిగించాలని సూచించారు. ఉద్యోగంలో రాష్ట్రానికి దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. పోలీస్ ఉదో ్యగాల్లో చేరి పోలీస్‌శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాబోవు తరం మీదేవ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, రిజర్వు ఇనె ్పక్టర్లు సుధాకర్, పోతుల రాజు, ఆర్ఎస్ఐలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హడలెలిస్తున్న వాహనాల తనిఖీ

**-బెంబేళ్లుత్తుతున్న వాహనదారులు**
**- అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై తనిఖీలు లేవా...?**
**పోలీసుల చర్యలపై విమర్శలు**




**కోడుమూరు, అక్టోబర్ 29(ప్రభాతవార్త):** పోలీసులు ప్రతి రోజు నిర్వహిస్తున్న వాహనాల తనఖీ లతో ద్విచక్ర వాహనదారులు బెంబెళ్లుత్తుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నాంణం రెండు గంటల పాటు నిర్వహిస్తున్నడంతో వాహనదారులు పాతబస్టాండు వైపు వెళ్లడానికి జంకుతున్నారు. పోలీసులు నిర్వహించాల్సి న విధులు ఎన్నో ఉన్న వాటి కంటే చలానాల నుంచి డబ్బు వసూలు చేయడమే వారికి విధిగా మారి పోయిందని చెప్పవచ్చు. పెండింగులో ఉన్న పెనాల్టిలను తప్పని సరిగా వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని ఆ మేరకే తాము వాహనాలను తనిఖీ చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వాహనాలను నుంచి ఎంత వారైన విడిచి పెట్టకుండగా వారి వద్ద నుంచి ముక్కు పిండి చలానాల సొమ్ములను వసూలు చేస్తున్నారు. ఇదే విధంగా పోలీసులు ఇదే రోడ్ల పైనే ప్రభుత్వ ఆదాయినికి భారీగా గండి కొడుతున్న వాహనాల జోలికి వెల్లడం లేదని వాహనదారులు ఇక్కడి పోలీసులు అనుసరిస్తున్న వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు. నిషేదిత ప్రాంతాల నుంచి ఇసుక రవాణా తరలించ కూడదని ఉన్న ప్రభుత్వ ఆదేశాలను గాలికొదిలేశారు. వాహనాల తనిఖీల దగ్గరనే ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లు ద్వారా తరలిస్తున్నా... వాటిని ఇదే పోలీసులు ఆపడం లేదని పలువురు వాహనాదారులు ఆరోపిస్తున్నారు. ఇసుక తరలింపు ద్వారా ప్రభుత్వానికి తమ కంటే ఇసుక రవాణా ద్వారా పెద్ద ఎత్తున ఆదాయానికి గండి పడుతున్నా వాటి గురించి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం.



## సచివాలయ ఉద్యోగుల అలసత్వానికి ఎంపిడిఓలే కారణం

**- పారిశుద్ధ్యలోపంపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టండి - జిల్లా కలెక్టరు**

**నంద్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది గ్రామ సచివాలయాలకు అలస్యంగా వచ్చి మొక్కుబడి రీతిలో విధులు నిర్వహిస్తున్నారే తప్పా లక్ష్యసాధనలో ప్రగతి కనబరచడం లేదని ఎంపిడిఓల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈసమస్య వస్తుందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపిడిఓలకు ప్రాధాన్యత అంశాల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలన్నారు. సచివాలయాల్లో ఎన్ని సర్వీసులు ప్రజలు అందిస్తున్నారు. నాడు నేడు కింద పాఠశాలల్లో జరుగుతున్న పనలు అభివృద్ధి, గడప గడపకు మన ప్రభుత్వం కింద చేపడుతున్న పనులకు ప్రతిరోజు సచివాలయ సిబ్బందితో సమీక్షించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పారిశుద్య లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇఓఆర్‌డిలు, సచివాలయ సిబ్బంది ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఎంపిడిఓలు సంబంధిత మండల కేంద్రాల్లో స్థానికంగా నివాసం ఉండాలన్నారు. ఈమేరకు అఫీసులో మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత అంశాల లక్ష్యానిన సీరియ స్‌గా తీసుకొని ప్రతివారం మండలస్థాయి సచివాలయ సిబ్బందితో కేటాయించిన లక్ష్యాలపై ప్రగతి సమీక్ష నిర్వహించాలని ఎంపిడిఓలను అదేశించారు. గృహాలపై ప్రతే ్యక దృష్టిసారించి లబ్దిదారులు ఇళ్లు నిర్మించుకునేలా పురమాయించాలని సూచించారు. దీంతో పాటు జియోట్యాగింగ్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగాలని సూచించారు. సమావేశంలో డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, డిఎల్‌డిఓ జనార్ధన్‌రెడ్డి, పిఆర్ఎస్ఇ రాంమోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ఇ మనోహర్, హౌసింగ్ ఇఇ మాధవరావు, అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొనా ్నరు.



## అంగన్‌వాడి కేంద్రాలకు గుడ్లు అందించడంలో ఏజెన్సీ నిర్లక్ష్యం..!

**పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త**

అంగన్‌వాడి కేంద్రాలకు గుడ్లు అందించడంలో ఏజెన్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పిల్లల తల్లిదండ్రులు, బాలింతలు, గర్భవతులు ఆరోపిస్తున్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు సరైన సమయంలో గుడ్లు సప్లయ్ చేస్తే చిన్నారులు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందుతుందని థర్డ్ ఫేస్ కింద 18వ తేదీ లోపు గుడ్లు అందించాల్సి ఉండగా 29వ తేదీ శనివారం రోజు గుడ్లు అందిస్తే కొన్ని సెంటర్లకు గుడ్లు అందక చిన్నారులు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందలేదన్నారు. పర్యవేక్షణ అధికారులు కూడ గుడ్ల ఏజెన్సీ లతో కుమ్మకై నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చిన్నారులు, బాలింతలు, గర్భవతులకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించని ఏజెన్సీ లపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# కౌన్సిలర్,వైస్ చైర్మన్ బసాబస..!

**:- నీకు మైక్ ఇవ్వడమే ఎక్కువ.. - కౌన్సిల్‌కి రావాలి..వెళ్లాలి..అంతే..ఏమీ మాట్లాడకూడదు..వైస్ చైర్మన్ - సమయపాలన పాటించని మున్సిపల్ చైర్మన్.**



వార్డు సమస్యలపై అధికారులపై మండిపడుతున్న కౌన్సిలర్ పార్వతి

**ఆదోని,అక్టోబరు 29,ప్రభాతవార్త :** నీకు మైకు ఇవ్వడమే ఎక్కువ కౌన్సిల్‌కి రావాలి..పోవాలి.. అంతే..నీకెందుకవన్నీ..జరిగిపోయిన పనుల గురించి ఈ సమావేశంలో మాట్లాడకూడదంటూ వైసిపి వైస్ చైర్మన్ నరసింహులు తెదేపా కౌన్సిలర్ పార్వతిపై మండిపడ్డారు. శనివారం ఆదోని పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశంలో చైర్మన్ బోయ శాంత సమయపాలన పాటించకపోవడంతో ఆమె అధ్యక్షతన కోసం అధికారులు,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు సుమారు 11నుండి 12గంటల వరకు అంటే గంటసేపు పడిగాపులు కాసే పరిస్థితి వచ్చింది. ఉదయం 11గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో కమీషనర్ రఘునాథ్‌రెడ్డి సమక్షంలో అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు,వైస్ చైర్మన్లు,వివిధ వార్డుల కౌన్సిలర్లు ఎదురుచూసి చూసి విసిగివేసారిన గంటకు మున్సిపల్ చైర్మన్ బోయ శాంత అధ్యక్షతనతో కౌన్సిల్ సమావేశం మొదలైంది. 18అంశాలతో కూడుకున్న నివేదికను కౌన్సిలర్ల ఆమోదం కొరకు ఉంచారు. మున్సిపల్ చైర్మన్ బోయ శాంత సభనుద్దేశించి మాట్లాడగా మొదటగా 25వ వార్డు కౌన్సిలర్ బాలాజీ మాట్లాడుతూ జనన మరణ నివేదికలపై అధికారుల తీరుపై మండిపడుతూ ప్రతి సచివాలయ పరిధిలో జనన,మరణ సర్టిఫికేట్ల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా చూడాలని తెలిపారు. 1వ వార్డు సమస్యల గురించి తెదేపా కౌన్సిలర్ పార్వతి మాట్లాడుతూ అధ్యక్షా గత 2016/17లో మా వార్డులో ప్రతి గృహానికి 209శౌచాలయాలు మంజూరై ఒక్కొక్క వాటికి సంబంధించి రూ.15వేలు చొప్పున నిధులు కూడా విడుదలయ్యాయి కానీ నేటికీ సగంపైగా బాత్‌రూమ్‌లు లేక మా వార్డు ప్రజలు బహిర్భూమికి బయటకు వెళుతున్నారని వార్డు ప్రజల తరుపున గళమెత్తి మా వార్డులో గతంలో ఉన్న వైసిపి కౌన్సిలర్,మెప్మా అధికారులు,మున్సిపల్ అధికారుల చేతివాటంతో సగానికిపైగా నిధులను మింగేశారు. ప్రస్తుతం ఒక నెలరోజులుగా ఈ వ్యవహారంపై పైనుంచి అధికారులు డోర్‌టుడోర్ సర్వే చేస్తున్నారు మొత్తం పట్టణంలో కోట్లలో అవినీతి జరిగిందని మాట్లాడుతుండగా ప్రస్తుతం ఇప్పుడున్న వైస్ చైర్మన్ నరసింహులు(గతంలో కూడా కౌన్సిలర్‌గా ఉన్నారు) ఇప్పుడా విషయమెందుకు,ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారు గతంలో ఆ పని మీ ప్రభుత్వమేగా చేసిందని నరసింహులు పార్వతిపై మండిపడ్డారు. నిధులు మంజూరు చేసింది మా ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వమైనా నాడు-నేడు ఉన్న వైసిపి కౌన్సిలర్లందరు అందులో ఎంత తిన్నారో తెలియాలి కదా నేను అధ్యక్షురాలితో మాట్లాడుతుంటే మీకేంటని పార్వతి ప్రశ్నించగా ఇక చాలు సమావేశ అంశాలు మాట్లాడాలని మ్యానేజర్ వైపు చూసి పదేపదే వైస్ చైర్మన్ మాట్లాడేసరికి పార్వతి మండిపడుతూ నా గొంతు ఎందుకు నొక్కుతున్నారో నాకు సమాధానం ఇవ్వవలసింది అధ్యక్షులు,అధికారులు ప్రోటోకాల్‌ని ఉల్లంఘించి మీరెందుకు గింజుకుంటున్నారు. వార్డులో ప్రజలు నన్ను ఎన్నుకుని ఈ కౌన్సిల్‌కి పంపారని ధ్వజమెత్తేసరికి వైస్ చైర్మన్,మిగతా వైసిపి కౌన్సిలర్లు నువ్వు కూర్చోమ్మ,ఇక చాలు నీకు మైక్ ఇవ్వడం కూడా ఎక్కువ,ఇక్కడ అవన్నీ మాట్లాడకూడదు తెగేసి చెప్పేసరికి పార్వతి కౌన్సిలర్లు,అధికారుల తీరుపై మండిపడుతూ మా వార్డు సమస్యల గురించి గత ఎన్నో నెలలుగా ప్రస్తావన చేస్తున్నప్పటికీ ఏ ఒక్క సమస్య తీరడం లేదని ప్రశ్నిస్తే నోరు కట్టేస్తారా..అంటూ సమావేశం నుండి బైకాట్ చేసి వెళ్లిపోయారు. మిగతా కొందరు కౌన్సిలర్లు ఈ సంఘటనను చోద్యం చూశారు తప్ప ఏమీ చేయలేకపోయారు. అధికారులు ఏ ఒక్కరు సుమారు 10ని॥లు కౌన్సిలరు పార్వతికి వైస్ చైర్మన్ నరసింహులుకు మధ్య వాగ్వివాదం జరుగుతున్నా మౌనం వహించారు తప్ప మాటకూడ మాట్లాడలేకపోయారు. బైకాట్ చేసిన పార్వతి కౌన్సిల్ సమావేశం బయట పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రశ్నించిన వారి పట్ల ఈ ప్రభుత్వం నాయకులు బెదిరించడం, భయపెట్టడం తప్ప ఇంకేమీ చేయలేదన్నారు. అడిగితే మైక్‌కట్ చేస్తున్నారు. ఇదేనా కౌన్సిల్ సమావేశంలో సాటి కౌన్సిలర్లకు ఇచ్చే గౌరవం. ఈ మాత్రానికి ప్రతి నెలా ఇక్కడికి పిలవడమెందుకని అధికారులు,చైర్మన్‌పై ధ్వజమెత్తారు.

## ఎల్ఇడి బల్బులు బిల్లుల్లో ఓ ఇంజనీరింగ్ అధికారి చేతివాటం

**(మొదటి పేజీ తరువాయి)** ఫెవికాల్ వీరులు మున్సిపాలిటిలో చాలమంది ఉన్నప్పటికి నన్నెమిచేయలేరన్న ధీమా ఆ ఉద్యోగిలో కనిపిస్తోంది. గత బదిలీల్లో మున్సిపల్ కమిషనర్‌ను పంపి ఆయన వేసిన పెనాల్టీ తాలుకు సంబంధించిన వ్యవహారాన్ని గోప్యంగా ఉంచిన ఘనుడు. తనకున్న రాజకీయ పలుకుబడితో అసిస్టెంటు కమిషనరుకు లేని సదుపాయాలను కూడ పొందుతుండడం గమనార్హం. కాంట్రాక్టర్లతో కుమ్మకై అక్రమంగా సంపాదిస్తున్న ఈయనపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతిని అడ్డుకట్ట వేసేందుకు ఏవరు చర్యలు తీసుకుంటారోనని పట్టణ ప్రజలు అశీస్తున్నారు.

### పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన

## ఘనత సిఎం జగన్‌కే సాధ్యం..

**(మొదటి పేజీ తరువాయి)** సొంత కుమారుల కన్న జగన్‌నే ఎక్కువ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ,జడ్‌పిటిసి రామకృష్ణ (కిట్టు),ఎంపిపి భర్త లుముంబా,డిఎస్పీ శ్రీనివాసులు,సిఐ రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ ఇద్రుష్‌భాషా,తహశీల్దార్ సుదర్శన్,ఎస్ఐభూపాలుడు,ఏఓ సురేష్ బాబు,విద్యుత్ ఏఈ ఖాజావలి,ఏపిఎం రమేష్,ఏపిఓ కృష్ణమూర్తి,కన్వీనర్ మల్లికార్జున,వైసిపి నాయకులు ప్రేమనాథ్‌రెడ్డి,మదన్‌మోహన్‌రెడ్డి,నారాయణరెడ్డి,కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు,రాష్ట్ర డైరెక్టర్ నీజాల్‌రెడ్డి ,హనుమంతరెడ్డి,పల్లెదొడ్డి,చంద్ర,యూసుఫ్,గఫూర్, కోకన్వీనర్ కబీర్,రాఘవేంద్ర, ఈరన్న ,చెరువు శీను, పుల్లన్న,వెంకటేష్,వన్నూరప్ప,యూత్ నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నూతన ప్రాజెక్టుల ప్రదర్శన




**పాణ్యం, అక్టోబర్29, ప్రభాతవార్త ;** పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు అటల్ ఇన్నోవేషన మిషన్ ఆధ్వర్యంలో స్థాపించిన అటల్ టింకరింగ్ ల్యాబ్ యందు గత రెండు రోజులుగా విద్యార్థులు తయారుచేసిన నూతన ప్రాజెక్టులను కమ్యూనిటీ అవుట్ రిచ్ ప్రోగ్రాం యందు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు వారి సృజనాత్మక ఆలోచనలు ప్రదర్శించిన తీరు న్యాయనిర్ణేతలను ముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు గ్రూపు మరియు వ్యక్తిగత అంశాలలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ సీఈసీ ప్రొఫెసర్ శరత్‌మనోహర్ మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ భౌతికశాస్త్ర అధ్యాపకుడు పి.శ్రీనివాసరెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జిలాన్‌బాషా, ఏటీఎల్ ఇన్‌చార్జి టీచర్ వెంకటప్రసాద్, ప్రొసోల్ మైండ్స్ అధినేత ఫయాజ్‌అహ్మద్, మెంటర్స్ అఖిల్, ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూమిలేని పేదలందరికి 2 ఎకరాల భూమి పంచాలి



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీలోని నరసింహాయ్య భవనంలో నంద్యాల మండలం రెండవ మహాసభ రత్నమయ్య అధ్యతన నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియరు నాయకులు బాలవుశేన్ పాల్గొని జెండా అవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈకార్య క్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సద్దాం వుశేన్‌లు హాజరయ్యారు. ఈసభలో 19 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులుగా బండి రత్నమయ్య, కార్యదర్శిగా బంగారయ్య, ఉపాధ్యక్షులుగా రామయ్య, జయన్న, శ్రీనివాసగౌడ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈకొత్తకమిటీ ఉపాధి సమస్యలు, భూ సమస్యలు, ఇళ్ళ స్థలాల సమస్యలపై అలాగే స్థానిక ఉద్యమాలు చేపట్టాలన్నారు.

## శ్రీరామాలయంలో గోపూజ,కుంకమార్చన నిర్వహించిన డా.మల్లు వెంకటరెడ్డి

**గోనెగండ్ల అక్టోబరు 29 ప్రభాతవార్త :** ఈశ్వరుడు అంటే ఈ సృష్టి అంతా ఆవహించి ఉన్నటువంటి పరమేశ్వర స్వరూపమని,అటువంటి పరమేశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవడమే నిజమైన జ్ఞాని అని,ప్రతి జీవిలో పరమాత్మను దర్శించడమే భారతీయ తాత్వికతని తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన శ్రీరామాలయం నందు గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ,కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతీయ ఆచార వ్యవహారాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉన్నదని అటువంటి ఆచారాలను ఏ ఒక్కరూ మరిచిపోకుండా భావితరాలకు అందించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నదని పిలుపునిచ్చారు.గత మూడురోజుల నుండి శ్రీమద్రామాయణం,మహాభారతం,భగవద్గీతలపై స్వామి స్వాత్మానంద చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులకు మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో డమాం జగదీశ్,కె.శ్రీనివాసులు రెడ్డి,జయంతి సత్యనారాయణ శ్రేష్టి, కె.గోపాల్‌రెడ్డి,బి.తిమ్మారెడ్డి, లక్ష్మయ్యాచారి,అర్చకులు శంకరయ్య,రామాచారి,బోయ ఎల్లప్ప,ఒడ్డె అలిబీరు,కురువ సుంకన్న,లింగన్న, తిరుమలాచారి,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నవంబరు 5న మంగళ కైశిక ద్వాదశి వ్రతంః-డా.మల్లు వెంకటరెడ్డి** దాస వైభవాన్ని చాటి చెప్పుటకు తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాలుగు దేవాలయాలు కేంద్రంగా మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు డా.మల్లు వెంకటరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాలకు సంబందించిన పుస్తకాలను,ప్రచురణ సామాగ్రిని స్థానిక భక్తులతో కలిసి ఆవిష్కరించారు.భారతీయ సమాజంలో ప్రతి కులానికి ఒక విశిష్టత ఉన్నదని,ప్రతి కులంలో ఒక మహ పురుషుడు జన్మించి మొత్తం సమాజానికి సరైన దారితెన్నులు చూపించారని అన్నారు.అంటువంటి మహనీయుల జీవితాలను నేటి సమాజానికి ఆదర్శంగా చూపించాలని ఈ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.కర్నూలు జిల్లాలోని గోనెగండ్ల మండల పరిధిలోని అయ్యకొండ గ్రామంలో శ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవస్థానం,సి బెళగల్‌లోని శ్రీచితలాముని నల్లారెడ్డి దేవస్థానం,నంద్యాల పట్టణంలో గోపాల్ నగర్ శ్రీ అంజినేయ స్వామి దేవస్థానం,ఆళ్ళగడ్డ బస్టాంట్‌లో శ్రీరామాలయం నందు నవంబరు 5వతేదీన ఉదయం 9 గంటల నుండి మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమం ఒక ఉత్సహం లాగా భక్తులందరూ కలిసి జరుపుకుంటారని వారు తెలిపారు.



## అరికెర గురుకుల పాఠశాలకు రెండో విడత నిధులు మంజూరు చేయాలి



**ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** ఆలూరు మండలం అరికెర బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కార్యదర్శి హెచ్.శ్రీనివాసులు, ఆదోని డివిజన్ కమిటీ సభ్యులు రవి, శివ ఆధ్వర్యంలో ఆలూరు మండలం అరికెర పాఠశాలు తనిఖీ చేశారు. ఏపీ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అరికెర బాలుర గురుకుల పాఠశాలలో మంచి సౌకర్యాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్,ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌లు స్పందించి 650 మంది విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నాడు-నేడు కింద నిధులు మంజూరు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మంచి ఆహారం, మంచి విద్య, మంచి వసతి సౌకర్యాలపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, వార్డెన్ రామాంజనేయులు, ప్రదీప్‌కుమార్, టీజీటీ సాంగిక, టి.అచ్చయ్య, పి.నాగేషు, ఎస్.మురళిమోహన్, పీఈటీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రి సహకారంతో నగర పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**- నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి**



**బేతంచెర్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో నగర పంచాయతీని సర్వతోముఖాభివృద్ధితోపాటు సుందరంగా తీర్చిదిద్దుతామని నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి అన్నారు.శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు కౌన్సిలర్లతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వారి వారి కాలనీలలో నెలకొన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ఇప్పటికే దశలవారిగా నగర పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చైర్మన్ చలంరెడ్డి అన్నారు.ఆర్థికశాఖ మంత్రి సహకారంతో మరిన్ని నిధులను తెచ్చుకుని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.పట్టణంలో రహదారుల విస్తీర్ణం,వీధుల్లో సిమెంట్ రోడ్లు,ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు నగరవనాలను చేపట్టడం జరిగిందన్నారు.మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సభ్యులు కూడా తమవంతు సహకారం అందించేందుకు ముందుకురావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కమిషనర్ రమేష్‌బాబు,నగర పంచాయతీ కౌన్సిలర్లు,నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళం

**బనగానపల్లె, అక్టోబర్29,ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన పెద్దమ్మ ఆలయానికి గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామస్తుడు గోపిక చెన్న కృష్ణారెడ్డి,నారాయణమ్మ దంపతుల కుమారుడు మల్లికార్జునరెడ్డి ఆయన సతీమణి సుహాసిని వారి కుమారుడు ఉజ్వనరెడ్డి,కుమార్తె మాధుర్యారెడ్డి కుటుంబ సభ్యులు పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులకు రూ.50,116ల విరాళాన్ని అందజేసినట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.ముందుగా దాత కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దాత చెన్నకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ ఆలయ ఆవరణంలో జరుగుతున్న అన్నదాన సత్ర భవన నిర్మాణానికి తమ వంతు విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు.గోపిక చెన్నకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు,పాడిపంటలు,సుఖసంతోషాలతో పెద్దమ్మ ఆశీస్సులు ఉండాలని పెద్దమ్మ తల్లిని కమిటీ సభ్యులు కోరుకోవడంతోపాటు ఆలయం తరుపున దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మనబడి నాడు నేడు పనులను వేగవంతం చేయాలి




**నందవరం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను అయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేగవంతం చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరంలో విద్యాధికారి సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో మనబడి నాడు నేడు దశ-2 పనులపై పునః సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందరభంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు కింద ప్రహరీగోడ నిర్మాణాలకు సంబంధించి రూ.18.53 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ముందుగా రివ్వాలింగ్ ఫండ్ కింద రూ.3.63 కోట్ల రూపాయలను మంజూరు చేయగా రూ.2.37 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేయడం జరిగిందన్నారు. ఇందుకు లోబడి ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కలిసి మనబడి నాడు నేడు పనులను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి సక్రమంగా సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి శ్రీనివాసరెడ్డి, మండల పిఆర్ ఎఇ జయన్న, ఐసిడిఎస్ అధికారిణి సుచరిత, పీఆర్సీలు ఉరుకుంద అనిల్‌కుమార్, మహేశ్వరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నేషనల్ ఎరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా కిట్లు పంపిణీ

**బనగానపల్లె, అక్టోబర్29,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీచైతన్య అకాడమిక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీధాత్రి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నేషనల్ ఎరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా కిట్లను డిగ్రీ కళాశాల బయాలజీ అధ్యాపకుడు గురుబ్రహ్మం చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాసా ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమని,నాసా ప్రయోగించిన శాటిలైట్స్ ఫలితాలు,ప్రజలు ప్రతినిత్యం జీవితంలో పొందే ప్రయోజనాలను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.అదే విధంగా విద్యార్థులు పట్టుదలతో చదుకుని గొప్ప శాస్త్రవేత్తలు కావాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్,ఆర్ఐ చౌదరి,కోఆర్డినేటర్ గోవింద్,ప్రధానోపాధ్యాయిని సుమలత,ఉపప్రధానోపాధ్యాయుడు సమీర్,డీన్ హరీష్,నాసా ఇన్‌చార్జ్ పవన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గర్భవతుల నమోదు వందశాతం చేయాలి - డిఐఓ డాక్టర్ ప్రభావతి



**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త** గర్భవతుల నమోదు వందశాతం చేయాలనీ జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రభావతి అన్నారు. శనివారం డిఐఓ పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సకాలంలో చిన్నపిల్లల పుట్టుకలు నమోదుచేయడంతోపాటు వారికి తగిన సేవలను అందించవలసిన బాధ్యత వుందన్నారు. వందశాతం చిన్నపిల్లలకు టీకాలు వేయించాలనీ, ఎక్కువశాతం గర్భవతులు ప్రాథమిక అరోగ్యకేంద్రంలో ప్రసవించేవిధంగా తగిన చర్యలుతీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక అరోగ్యకేంద్రం పరిసరాలను గదులతోపాటు రికార్డులను పరిశీలించారు.బీరవోలు గ్రామంలో 104 వాహనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మార్సల్‌అర్ట్స్‌కు ఎంపికైన లక్ష్మాపురం గురుకులం విద్యార్థినీలు



**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి మార్సల్‌అర్ట్స్ పోటీలకు ఎంపికైనట్లు లక్ష్మాపురం డాక్టర్ బిఅర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఉపాధ్యాయురాలు సుభద్రమ్మ, పిఇటి డి.లావాణ్య శనివారం తెలిపారు. మార్షల్ అర్ట్స్ పోటీలకు సీనియర్ విభాగంలో పి.లోహిత, కె.జెస్నీపర్, వై.కీర్తి, వై.దివ్య, ఎస్.మానస ఎంపికయ్యారు. జూనియర్ విభాగంలో కె.నక్షత్ర, కె.దానకుమారి, ఎం.పవిత్ర, బి.పద్మావతి, ఎం.జ్యోతి, అర్.అర్చన, ఎ.అక్షయ, ఎం.ప్రవల్లిక, బిటి.జయలక్ష్మి, ఎ.అక్షిత, డి.మేరీపవిత్ర, ఎల్.శృతి హర్ష, కె.శ్రవంతి, కె.లక్ష్మిభవాణి, టి.మేఘన, జి.పుల్లమ్మ, ఎం.వైష్ణవి, ఎం. హర్షిణి,ఎం.అనూష, బి.స్వాతి, బి.ప్రతీగర్వవ్,బి.శ్యణి, బి.దరణి, పి.కీర్తి, అర్.సారిక ఎంపికయ్యారు. ఈనెల 30వతేదీ చిత్తూరు జిల్లా రేణిగుంటలో రాంబో హైస్కూల్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొంటున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఉపాధ్యాయురాలు సుభద్రమ్మ, పిఇటి డి.లావాణ్య చెప్పారు. విజయం సాధిస్తే కేరళరాష్ట్రంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందనీ వారు తెలిపారు.

## విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతోనే మంచి భవిషత్తు




**నందికొట్కూరు, అక్టోబర్ 29,ప్రభాతవార్త:** విద్యార్థులు ఎక్కడైన గాని స్వీయ క్రమశిక్షణతోనే మంచి భవిషత్తు ఉంటుందని ఎబివిపి నంద్యాల జిల్లా ప్రాముఖ్ అన్నెం పార్థసారథిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వాసవి భవనంలో 29,30, తేదీలలో జరిగే నంద్యాల మరియు కర్నూలు జిల్లాల విభాగ్ అభ్యాసవర్గ మొదటి రోజు అన్నెం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్య అతిథిగా హాజరయిన శ్రీనంది జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతు విద్యార్థులు ఒక భాధ్యాతయుతంగా చదివితే మంచి బంగారు భవిషత్తు ఉంటుందని, ఒక ఆశయంతో చదవాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రాంత సంఘటన కార్యదర్శి చిరిగే శివకుమార్ మాట్లాడుతు ఎబివిపి నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేయడమే కాకుండా వారిలో వివిధ కార్యక్రమాల ద్వారా దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ మహేష్‌కుమార్, కళామంచి కన్వీనర్ నాగరాజు, ఎస్.ఎఫ్.డి.కన్వీనర్ భానుప్రకాష్‌రెడ్డి, కర్నూలు, నంద్యాల జిల్లా కన్వీనర్లు మారుతి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నెహ్రూనగర్ మృధువర్షిణి



**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** కర్నూలు స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల వాలీబాల్ జట్లఎంపికలో పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మేకల మృధువర్షిణి ఎంపికైనట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి అహమ్మద్ షరీప్ శనివారం తెలిపారు. మృధువర్షిణి ఎంపికపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్, స్కూల్ కమిటీ చైర్మెన్ మేకల మధుకుమార్, పిడి. వెంకటేశ్వర్లు, పాఠశాలస్టాప్ సెక్రెటరీ స్వామినాథం, ఉపాధ్యాయులు ఎం.యోగేంద్రబాబు, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేశారు. మృధువర్షిణి జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికకావడం అభినందనీయమనీ జాతీయ స్థాయికి ఎదగాలనీ వారు అశాభావం వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు కేసనశంకర్‌రావు త్వరగా కోలుకోవాలని పూజలు



**ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త ;** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం సూర్యసేమ్ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు కేసనశంకర్‌రావు త్వరగా కోలుకోవాలని కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసెశివన్న పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలోని లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో కేసనశంకర్‌రావు త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు. శనివారం మాచర్లలో బీసీలు నిర్వహిస్తున్న సమావేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు నుంచి మాచర్లకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతోనే కేసన శంకర్‌రావు బయటపడ్డారని చెప్పారు. ప్రస్తుతం ఆయన దాచేపల్లి క్రాంతికుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, త్వరగా కోలుకుని ఆకాంక్షించారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : సి.పి.ఐ



**క్రిష్ణగిరి, అక్టోబర్29,ప్రభాతవార్త :** పంటలను నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మండల సి.పి.ఐ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మండల తహసీల్దార్ కార్యలయంనకు చేరుకొని మండలంలో అధిక వర్షాల వలన పత్తి,వేరుశనగ,మిరప,ఆముదం పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఎకరాకు సుమారు లక్ష రుపాయల వరకు నష్ట పోయారు.అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ అదికారి ఆర్.ఐ మస్తాన్‌కు అందజేశారు.ఈ వినతి పత్రంలో అందజేసే కార్యక్రమంలో సి.పి.ఐ మండల కార్యదర్శి రవిమెహన్,మండల సమితి సభ్యులు సుంకన్న,మల్లికార్జున,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 31న అన్ని పాఠశాలల్లో పటేల్ జన్మదిన వేడుకలు

**నంద్యాల విద్య, అక్టోబరు 29, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈనెల 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఐక్యతా పరుగును నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. శనివారం విలేఖరులతో మాటా్లడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు మండల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరు ఆరోజు ఉదయం 7 గంటలకు నిర్వహించాలని అదేశించారు. ఎన్‌సిసి క్యాండెంట్లు, వాలంటీర్లను కలుపుకొని విద్యార్థులందరు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంఇఓలు పాల్గొన్నారు.

## సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఇవ్వడం సబబుకాదు

-పిఎస్‌హెచ్ఎం కన్వర్షన్ కోసం మరోసారి అప్షన్ ఇవ్వాలి
-ఎస్టీయు రాష్ట్ర నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

**నంద్యాల విద్య, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్ల జాబితా యందు కొంతమంది పేర్లు నిబంధనలకు విరుద్ధంగా సీనియార్టి జాబితాలో ముందుకు వచ్చాయని సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఇవ్వడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీక అని రాష్ట్ర ఎస్టియు సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బరాయుడులు పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలి అధ్యక్షతన కార్యకర్తలు ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 81 మందికి కన్వర్షన్ కింద ఉత్తర్వులు ఇచ్చారన్నారు. మరోసారి కన్వర్షన్ అప్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలీనం కాకుండా కొనసాగుతున్న ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి 62 సంవత ్సరాల పదవివిరమణ వయసు పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. 10 నెలలుగా అటు పెన్షన్‌కు కానీ ఇటు జీతానికి నోచుకోక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి జనవరి 22 నుంచి పదవివిరమణ వయసు వర్తించేవిధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుబ్బయ్య, రాష్ట్ర సాంకేతిక కార్యదర్శి నాగేంద్రకుమార్, శ్రీనివాసరావు, గాండ్ల నాగేంద్ర తదితరలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం



**హొళగుంద, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం కర్నూలులోని సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగింది. జిల్లా సమితి సమావేశంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ మాట్లాడుతూ హొళగుంద మండలంలో ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు గురించి జిల్లా జాతీయ అధ్యక్ష, కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లి వారి దగ్గర చర్చించడం జరిగిందన్నారు. మా మండలం వెనుకబడ్డ మండల మని ఈ సమస్య చాలా సంవత్సరాల నుంచి ఉందన్నారు. అలాగే హొళగుందలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా అక్కడ ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసి నిరంతరం విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని ఆయన తెలియజేశారు.

## యుటిఎఫ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన



ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

**ఆలూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల జిపిఎస్, సిపిఎస్ విధానాలను రద్దు చేయాలని యుటిఎఫ్ ఆద్వర్యంలో శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కాశీం మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల కలిగే ప్రయోజనాలను, సిపిఎస్, జిపిఎస్, ఓపిఎస్ విధానాలను పోల్చుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వివరించే ప్రయత్నంలో భాగంగా ప్రత్యేక సంచికను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్స్‌ను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్‌బాబు, బసవరాజు, రంగనాథ్, మంగయ్య, రూప, వహీదా, శిరీష, జయంతి, షేక్షావలి, గోవిందప్ప పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ



ప్రతిభ చూపిన కేజీబీవీ విద్యార్థులు శరణ్య, క్రాంతి, వసంత

**గోనెగండ్ల అక్టోబరు 29 ప్రభాతవార్త :** నియోజవర్గం స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ నందు గోనెగండ్ల కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినిలు శరణ్య 400 మీటర్స్, మరియు 100 మీటర్స్‌లో ప్రథమ స్థాయిలో నిలిచారు. అలాగే హైజంప్‌లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అండర్ 14 విభాగంలో క్రాంతి 600మీటర్స్‌లో ద్వితీయ, 400మీటర్స్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే వసంత అండర్ 17 విభాగంలో 800మీటర్స్‌లోప్రథమ స్థానంలో నిలిచారు. మరుతమ్మ షాట్ పుట్‌లో ద్వితీయ స్థాయిలో నిలిచి గోనెగండ్ల కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనుపరిచారని కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ విద్యవతి, పీఈటీ ఉపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయరాలు విద్యార్థినిలకు అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని వారు కోరారు.

## అభయాంజనేయస్వామికి పూజలు

**పెద్దకడుబూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** కార్తీకమాస అమావాస్య సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీ అభయాంజనేయస్వామికి ప్రతి శనివారం, ప్రతి మంగళవారం ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహామంగళారతి తదితర పూజలు చేసినట్లు ఆలయ నిర్వాహకులు, పూజారులు, గ్రామస్తులు తెలిపారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి తూర్పు నూతన రాజగోపుర నిర్మాణం



**మిడుతూరు, అక్టోబర్29, ప్రభాతవార్త ;** మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ రాజగోపురం నిర్మాణం కలగానే మిగిలిపోతుందనుకున్నారు. అప్పటి పరిస్థితులు కూడా అలాగే ఉండేవి. కానీ గ్రామపెద్దలు ప్రజలు చేయిచేయి కలిపారు. నిర్మాణానికి అడుగువేశారు. మిడుతూరులో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం రాజగోపురం నిర్మాణం శిల్పుల చేతుల్లో అద్భుతంగా శరవేగంగా రూపుదిద్దుకుంటుంది. రెండు కళ్లు చాలడం లేదు. ఇదిఇలా ఉండగా మరోవైపు దేవాలయం మరింత అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నట్లు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువా చిన్నమలాలప్రెడ్డి, దేవాలయ రాజగోపురం అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి చెప్పారు. దేవాలయం తూర్పువైపు నూతనంగా 32 అడుగులతో మరో నూతన రాజగోపురం నిర్మాణంతో పాటు ఆవరణలో కళ్యాణ మండపం భక్తులు సౌకర్యం కోసం గదుల నిర్మాణం జరగనున్నట్లు తెలిసింది. ఈ నిర్మాణం కోసం ఇప్పటికే సంబంధిత అధికారులు దేవాలయం పరిశీలించారు. దీనికి సంబంధించిన నిర్మాణాలకు ఎస్టిమేషన్ వేస్తున్నట్లు తెలిసింది. ఈ నిర్మాణాలు పూర్తి అయితే దేవాలయానికి మహర్దశ ఎస్ఐ మారుతిశంకర్ సహాయ సహకారంతో శుభ్రపరిచిన దేవాలయానికి చెందిన పుష్కరిణి కోనేరులో వందల సంవత్సరాల అనంతరం భూగర్భ జలాలు పెఇరగి జలకళతో నిండుగా కనువిందు చేస్తుంది. శ్రీలక్ష్మి చెన్నకేశవ దేవాలయం వివిధ నిర్మాణాలతో రూపురేఖలు మారుతున్నాయి. వచ్చే యేడాది ఏప్రిల్ నెలలో జరగబోయే తిరుణాల నాటికి ప్రధాన రాజగోపుర నిర్మాణం పూర్తవుతుందని భక్తులు ఆశిస్తూ ఎదురు చూస్తున్నారు.

## గూడెంచేన్లలో ప్రజల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని

– ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

**పాణ్యం, అక్టోబర్29, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలోని గూడెంచేన్ల మూడో వార్డులో ఎన్నో సంవత్సరాలుగా కాలనీలో రోడ్లు లేకపోవడంతో వర్షం పడితే రెండు మూడు అడుగుల మేర వర్షం నీరు నిల్వతో కాలనీవాసులు అవస్థలు పడేవారు. విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్‌బాషాను తాత్కాలికంగా గ్రావెల్ పనులకు ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కాటసాని ఆదేశాలతో శనివారం కాలనీలో పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్‌బాషా, వైసీపీ నాయకులు చందమామబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఏఈ మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రెండు రోజుల్లో కాలనీలో



గ్రావెల్ రోడ్లు వేయుటకు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు కాలనీ ప్రజలు స్పందిస్తూ సమస్యను పరిష్కరించిన ఎమెమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మండల ఎంపీపీ హుసేన్‌బికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాబుసానిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ స్థాయిలో బాస్కెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు




జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం


**పాణ్యం, అక్టోబర్29, ప్రభాతవార్త ;** అమెరికలో ఎంత ప్రజాదరణ కలిగిన బాస్కెట్ బాల్ క్రీడలో మన యువత కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ బాస్కెట్‌బాల్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక పోటీలు నంద్యాల ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. అనంతరం జేఎన్‌టీయూ పరిధిలోని 32 కళాశాలల నుంచి 62 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. శాంతిరాం ఫార్మసీలో జేఎన్‌టీయూస్థాయిలో కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు ఈ పోటీలను యూనిర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ బి. జోజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపిక అయిన క్రీడాకారులు సౌత్‌జోన్ తరపున బెంగళూరులో జాతీయస్థాయిలో జరిగే పోటీలకు హాజరవుతారన్నారు. సీనియర్ బాస్కెట్‌ఆల్ క్రీడాకారులు ఈ జట్టుకు శిక్షణ ఇస్తారన్నారు. అయితే 2008లో అనంతపురం జేఎన్‌టీయూ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు 20 క్రీడా పోటీల నిర్వహణకు వ్యయ ప్రయాసలు ఓర్చి సహకరించిన ఆర్‌జీఎం శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డా.శాంతిరాముడుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డా.అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువులో, క్రీడల్లో, ఉపాధి అవకాశాల్లో సత్తా చాటడమే తమ లక్ష్యమన్నారు. అందుకే కళాశాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా సోపర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ ఎంఎన్‌వి రాజు, నెల్లూరు జిల్లా కు చెందిన బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీనివాసరావు, గుంటూరు జిల్లాకు చెందిన బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీనివాసరావు, ఇండియన్ బాస్కెట్‌బాల్ ప్లేయర్ నాగచంద్ర, ఆకాంక్ష, జూనియర్ కళాశాల బాస్కెట్ బాల్ కోచ్ నవీన్, ఆర్‌జీఎం విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్, కోచ్‌లు సుబ్బరాజు, నాయక్ పాల్గొన్నారు.

## ఇంటింటి కుళాయి కనెక్షన్‌ను పరిశీలించిన కేంద్ర బృందం



**సిబెళగల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని జలజీవన్ మిషన్ కింద బ్రాహ్మణదొడ్డి గ్రామానికి రూ.10.36లక్షలతో పనులు చేపటారు. ఆ పనులను కేంద్ర బృందం శనివారం గ్రామంలో చేపట్టిన అన్ని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.ఎస్.హోజా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదలకు ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేశాయన్నారు. వాటిని ప్రజలందరూ సద్వినియోగపరుచుకుని మన గ్రామాన్ని పారిశుద్ధ్యంగా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లను నియమించింది. మనమందరం సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. అదే విధంగా ప్రతి ఫీల్లింగ్‌కు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం రమేష్ కుమార్, భీమ్‌శంకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్, ఐఎస్ఏఎస్‌వైఏ టీం మరియు ఎంపిడివో రాముడు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూల్ హెచ్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సర్పంచ్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు పైప్‌లైన్ పనులను పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రంగస్వామి



**కర్నూలురూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని శివరామపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు దాదాపు లక్ష రూపాయలతో పనులు జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంగస్వామి తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో మంచినీటి పైప్‌లైన్ వెలుతుందని కుళాయి కనెక్షన్ తీసుకోవాలనుకున్నవారు ప్రభుత్వానికి తగిన డిపాజిట్ చెల్లించి కుళాయి కనెక్షన్ పొందవచ్చని ఆయన తెలిపారు. అదే విధంగా ఆయన గ్రామంలోని ప్రతి వీధి వీధికి తిరిగి పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పైప్‌లైన్ వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పైప్‌లైన్ వెళ్లాలని గుత్తేదారులకు సూచించారు. అదే విధంగా గ్రామంలో ఉపరితల ట్యాంక్‌కు ఇనుప నిచ్చెన రిపేరీలో ఉందని తెలుపగా దానిని మరమ్మతులు చేయిస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, గ్రామస్తులు ఉన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**కౌతాళం, అక్టోబర్29, ప్రభాతవార్త ;** అకాల వర్షాల ధాటికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. కౌతాళం మండలంలోని 34 గ్రామాలు ఎక్కువ శాతం మిరప, పత్తి మొదలగు పంటలను సాగు చేశారన్నారు. గత 15-20 రోజులుగా వర్షాలు రావడంతో రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి రైతుకు ఎకరాకు రూ.50 వేలు నష్టం జరిగిందని, మిరప పంట రైతుకు ఎకరాకు రూ.75 వేలు నష్టం జరిగిందని, వీటితో పాటునది తీర ప్రాంతంలో వంక ప్రాంతంలో పొలాల్లో ఇసుక దిబ్బలు ఎక్కువగా కొట్టుకుని వచ్చి నష్టపోయారన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, సీపీఐ మండల నాయకులు ఈరన్న, రైతులు జిలాల్ కదిరప్ప, చంద్రప్ప, నాగరాజు, మారెన్న, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**గడివేముల, అక్టోబర్29, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31న నిర్వహించే సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి (జాతీయ సమైక్యత దినోత్సవాలు) వేడుకల్లో భాగంగా శనివారంనాడు ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారంనాడు బహుమతులను అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు వ్యాసరచన, వకృత్వపు తదితర పోటీల్లో మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని, చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠవాల ఉపాధ్యాయులు కళ్యాణ్, జైపాల్, షాజహాన్, కుసుమ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్‌సి ద్వార రైతులకు సాగునీరందించాలి

:- జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప



**ఆలూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఎల్ఎల్‌సి ద్వార రైతులకు సాగునీరందించాలని జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా మోకా వద్ద కూలిపోయిన వంతెనను వెంటనే నిర్మించి రైతులకు సాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెర్నేకల్ వెంకప్ప డిమాండ్ చేశారు. ఆలూరు నియోజకవర్గంతో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు ప్రాంతాల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం వరి, మిరప, పత్తి తదితర పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. 15రోజులుగా ఎల్ఎల్‌సి ద్వారా సాగునీటి సరఫరా నిలిచిపోయినా ఎందుకు సంబం ధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పెండి ంగ్‌లో ఉన్న వేదావతి, గుండ్రేవుల రిజర్వాయర్‌లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## రోడ్డుసైడ్ చిన్నవ్యాపారస్థులను తొలగిస్తే నగరాన్ని స్థంబింపచేస్తాం



**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబరు 29, ప్రభాతవార్త:** చాలిచాలని ఆదాయాలతో రోడ్డుసైడ్ చిన్న చిన్న వ్యారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలను పోషించుకుంటున్న చిరువ్యాపారస్థులను, ఆటో డ్రైవర్లను వేదింపులకు గురిచేస్తే నగరాన్ని స్థంబింపచేస్తామని సిఐటియు శ్రామిక మహిళా జిల్లా కన్వీనరు పి నిర్మల అధికారులను హెచ్చరించారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ఏపీ ఆటో వర్కర్స్, డ్రైవర్ల యూనియన్ సిఐటియు న్యూసిటి కమిటీ వారి అధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో అటో డ్రైవర్లు, చిరువ్యాపారస్థులు హాజరయ్యారు. జిల్లా కన్వీనర్ పి నిర్మల, న్యూసిటి అధ్యక్షకార్యదర్శులు నరసింహులు, సిహెచ్ సాయిబాబా, ఉపాధ్యక్షులు టి రాముడు, జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక వ్యాపారులుగా, అటో కార్మికులుగా ఉంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చిరువ్యాపారాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిన్న వ్యాపార సంఘం నాయకులు గౌస్, మల్లి శ్రీను, నాయకులు లక్ష్మయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస ప్రత్యేక పూజలు

**దేవనకొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** కార్తీక మాసం కావడంతో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవస్థాన నిర్వాహకులకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొదటి శనివారం కావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి ఆద్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక మాసం సందర్భంగా దేవనకొండ సింగిల్‌విండో చైర్మన్ లక్ష్మిదేవమ్మ, వైసిపి మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు దంపతులు స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

## 31న రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** శ్రీసర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా పగిడ్యాలలో సోమవారం ఉదయం "రన్‌ఫర్ యూనిటీ" పేరుతో "3కేరన్" మండల స్థాయిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ పరిపాలనాధికారి నాగరాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో అయన మాట్లాడుతూ రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులందరు "రన్‌ఫర్ యూనిటీ" కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా పరిపాలనా అధకారి నాగరాజు కోరారు.

## రూ.15.34కోట్లు మంజూరు సి.యం.కు శాప్ చైర్మన్‌కు కృతజ్ఞతలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

**నందికొట్కూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణాభివృద్ది కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.15.34 కోట్లు మంజూరు చేయడంపై పురపాలక సంఘం పాలక మండలి కృతజ్ఞతలు తెలిపారు. నిధుల కోసం విశేషంగా కృషి చేసిన శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కౌన్సిలర్ చిన్న రాజు మాట్లాడుతు దాదాపు 60 ఏళ్ళుగా దళితులు సాగు చేసుకుంటున్న భూములను డంప్‌యార్డు పేరుతో స్వాధీనపం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెంటనే విరమించుకొని దళితులకు ఇవ్వాలని వారు కోరారు. కౌన్సిలర్ చాంద్‌బాష ప్రస్తుతం ఉన్న డంప్‌యార్డు వలన వాసన భరించలేక పోతున్నామని దానిని మార్చాలన్నారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలు వివరించారు. దళితుల భూములలో డంప్‌యార్డు వద్దు అని సమావేశం జరుగుతుండగానే సి.పి.యం. ప్రజా సంఘాలు, బిఎస్పీ పార్టీ నాయకులు నినాదాలు చేసి చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి డంప్‌యార్డు ఏర్పాటుపై అన్ని ఆలోచించిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని దానిపై అధికారులు భూములకు సంభందించిన రికార్డుల పరిశీలిస్తున్నారని, తహాసీల్దార్‌తో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకు ండా ఎస్సై ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు.

## జగద్గురు పండితారాధ్య మహాపాదయాత్రను విజయవంతం చేయండి



**వెల్దుర్తి, అక్టోబర్29, ప్రభాతవార్త :** శ్రీశైల జగద్గురు శ్రీ డాక్టర్ చెన్నసిద్దరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి వారి మహాపాదయాత్ర నవంబర్ 23 నుంచి 30వ తేది వరకు కర్నూలు జిల్లా మీదుగా శ్రీశైలం వరకు కొనసాగుతుందని వెల్దుర్తి మండల జంగమ మహేశ్వర సంక్షేమసంఘం ప్రతినిధులు, వెల్దుర్తి మండల ఇంచార్జ్ చాముండేశ్వరి అన్నారు. స్థానిక శ్రీవెంకటేశ్వరసద్గురుసాయినాథ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాములకు, అదేవిధంగా అయ్యప్పస్వాములతో కలిసి రాబోవు రోజుల్లో చేస్తున్న శనివారం ఈ మహాపాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఇంచార్జ్ చాముండేశ్వరి, సభ్యులు పార్వతయ్య, శివశంకరయ్య, శశికుమార్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో ఆదివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని కర్నూలు నగర పాలక కమిషనర్ భార్గవ్ తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ జాతీయ రహదారి సంతోష్‌నగర్ కూడలి వద్ద నీటి శుద్ధి నిమిత్తం సమ్మర్ స్టోరేజ్ నుంచి అశోక్‌నగర్ పంప్‌హౌస్‌కు వచ్చే నీటి పైపులైన్‌కు ఏర్పడ లీకేజి మరమ్మత్తుల కారణంగా నగరవ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ఇప్పటికే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని నగర ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు.

## విద్యార్థి నాయకుడికి ఎమ్మెల్సీగా అవకావం ఇవ్వండి



మాట్లాడుతున్న వంకిరిరామచంద్రుడు

**కోవెలకుంట్ల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల నియోజక వర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను విద్యార్థి నాయ కుడనైనా నాకు మద్దత్తు ఇవ్వాలని వం కిర రామచంద్రుడు కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల నియోజక వర్గానిక నంద్యాలకు చెందిన వంకిర రామచంద్రుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అందులో బాగంగా అయన శనివారము కోవెలకుంట్ల పట్టణంలో పలువరి కలిసి మద్దత్తు ఇవ్వాలని కోరారు. అందులో సప్తగిరి పాఠశాలలఅదినేత సప్తగిరి నాగేశ్వరరెడ్డి, అలాగే అదర్శ స్కూలు కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ్, అలాగే సబ్ ఇంస్పెక్టరు చంద్రశేఖరరెడ్డిని కలిసి తనకు మద్దత్తు ఇవ్వాలని కోరారు.

## మంత్రి చొరవతో సాగునీరు విడుదల

:- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

**చిప్పగిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు సాగునీటిని రెండ్రోజులలో విడుదల చేస్తున్నట్లు చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మండల కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ పత్తి, మిరప, వరి పంటలకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు తన దృష్టికి తీసుకురాగ వెంటనే తాను మంత్రి గుమ్మనూరు జయరాంతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నాడన్నారు. ఇలాంటి తరుణంలో కాలువకు నీరు రాకపోవడం ఏమిటని అధికారులు ముందస్తు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులందరు కూడా హంద్రీనీవాకు ఉండే అనధికార కనెక్షన్లను తొలగించి ఏబిసి కాలువకు ఉన్న ముళ్ల చెట్లు, వండు మట్టిని తొలగించి సాగునీరు త్వరగా వచ్చేలా చూసుకునే భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తాలుక వైసిపి బూత్ కమిటీ సభ్యులు ఏరూరు రాజన్న, వైసిపి నాయకులు శ్రీధర్, రాజన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్స్, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**సిబెళగల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని గొల్లలదొడ్డి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గడప గడప సచివాలయం నిధుల కింద ప్రభుత్వం గ్రామానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ పనుల నిర్మాణాలను చేపట్టుటకు గ్రామ సర్పంచ్ రామలింగమ్మ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్, వీఆర్వో లింగేష్, మహిళా సంరక్షకురాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తాం

**- క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించిన బీసీ ఇందిరారెడ్డి**



ఆర్థిక సహాయం అందజేస్తున్న బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్29,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన హుస్సేన్‌వలి అనే క్రీడాకారులకు నేపాల్ దేశంలో నవంబర్ 4వ తేది జరగబోయే అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికకావడంతో క్రీడాకారుడిని అభినందించి ఆర్థిక సహాయం అందజేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి.ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే అక్టోబర్ 4వ తేదిన హైదరాబాద్ లోని హిమయత్‌నగర్‌లో జరిగిన నేషనల్ క్రికెట్ పోటీలలో హుస్సేన్‌వలి పాల్గొని నేపాల్ దేశంలో జరగబోయే అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికకావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.అనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ క్రీడలతోపాటు క్రీడాకారులను తాము ఎల్లప్పుడు ప్రోత్సహిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కైప రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## తోటి విద్యార్థుల చేయూత

**- మా చేతులు చిన్నవే... హృదయం విశాలం**



చిన్నారికి సాయం అందజేస్తున్న విద్యార్థులు

**గడివేముల,అక్టోబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న చిందుకూరు గ్రామానికి చెందిన విద్యార్థిని పూజిత తల్లిదండ్రులు ఇరువురు సంవత్సరకాలంలో మృతిచెందారు. తల్లిదండ్రులమృతి, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి ఆ విద్యార్థిని. పాఠశాలకు హాజరవుతున్న పూజితను చూసిన తోటి విద్యార్థులు చలించి పోయారు. కొంత నగదును జమ చేసుకుని దాదాపుగా రూ.28 వేలు విలువచేసే నిత్యావసర సరుకులను హెచ్ఎం నిర్మల వసుంధరదేవి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను మీ చేతులు చిన్నవే అయినా హృదయం మాత్రంచాలా విశాలమైనదని కొనియాడారు. భవిష్యత్‌లో మీరు సమాజానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, సుబ్బారెడ్డి, చంద్రావతి, కోమలమ్మ, పుష్పకుమారి, మారెన్న, శ్రీనివాసులు, బాలస్వామి, ఆదిశేషమ్మ, కవిత, మాజీ విద్యాకమిటీ చైర్మన్ గోవిందరాజులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మహబూబ్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక



సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న అధికారి

**అవుకు,అక్టోబర్29,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులు మరియు ఆయా అభివృద్ధి పనుల పై సామాజిక బహిరంగ సభను జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా పీడీ రామచంద్రారెడ్డి, అడిషనల్ పీడీ సలీమ్‌బాషాలు పాల్గొన్నారు.అధికారులు అభివృద్ధి పనులను పరిశీలించారు.అనంతరం అక్కడక్కడ చిన్న చిన్న తప్పులు దొర్లాయని గమనించి వారి నుండి మొత్తం రూ.1,00,299లు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రైతులు అధికారులతో తమ సమస్యలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఈవో సిద్ధం లింగమూర్తి,ఏపీడీలు సాంబశివరావు, శ్రీవిద్య,క్వాలిటీ కంట్రోలర్ రాగిణి,ఈజీఎస్ కౌన్సిలింగ్ మెంబర్ పుల్లారెడ్డి,ఎంపిడివో ఆజామ్‌ఖాన్,ఎంపిటిసి రామప్ప, వెటర్నరీ అధికారులు,ఫారెస్ట్ అధికారులు, ఈజీ ఎస్ స్టాఫ్,అధికారులు,ప్రజలు,రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బిసిలపై వైసీపీవి కపట ప్రేమ



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** బిసిలను బానిసలుగా చూస్తు బడుగు బలహీనవర్గాలను అణగతొక్కుతూ తమ సామాజిక వర్గానికి పెద్ద పీటవేస్తు ఇప్పుడు బిసిల ఆత్మీయ సభ జరపడం, బిసిలపై కపట ప్రేమ చూపించడం వైసీపీకే దక్కిందని రాష్ట్ర బిసి అధికార ప్రతనిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ జగన్నాటకంలో మూడున్నర సంవత్సరాల్లో బిసిలను అదుకున్నది లేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో బిసిల సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. అదరణపథకం అడ్రస్ లేదు, విదేశీవిద్య, స్కిల్ డెవలంప్‌మెంట్ ఎక్కడా, పెళ్లికానుక ఏది, నిరుపేదలు ప్రమాదంతో మరణిస్తే భీమా లేదు. బిసిలకు చెందిన రూ.30 వేలు కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని వాపోయారు. పేరుకే 56 కార్పొరేషన్లు అని ఒక్క బిసికైనా న్యాయం జరిగిందా? సలహదారుల్లో బిసిల శాతమెంత అని పేర్కొన్నారు. దీన్ని బట్టి తెలుస్తోంది వైసీపీ మాటల పార్టీ అని. రాబోయే రోజుల్లో బిసిలంతా ఏకమై కపట ప్రేమ చూపిస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

**కల్లూరు,అక్టోబర్29,ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 34వ వార్డులోని కృష్ణానగర్ మరియు గణేష్‌నగర్‌లోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతిరహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బి.వై.రామయ్య మాట్లాడుతూ కాలనీలో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అవి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తానేప్పుడు అందుబాటులో ఉంటానని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అవి త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు, శ్వేతారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి,సుదర్శన్‌రెడ్డి,కోఆప్షన్‌మెంబర్ కృష్ణమూర్తి,జెడ్పీటీసీ అలా ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

## పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయి- ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,అక్టోబర్29,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ప్రజల మద్దతే తమ పార్టీని గెలిపిస్తాయని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలో 4వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికై హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవిని గ్రామసర్పంచ్ నిర్మల,నాయకులు మాధవస్వామి,రామస్వామి పూలు,బాణసంచా,మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యేకు వారు గజమాలతో సత్కరించి ఆహ్వానించారు.ఆమె వైకాపా నాయకులు,కార్యకర్తలు,అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బోయపేటలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరించారు.సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు.ఆమె చిన్నారులు,మహిళలు,వృద్దులను అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి భార్య ఎమ్మెల్యే శ్రీదేవి మా గడపకు వచ్చింది అనే సంతోషంతో మహిళలు ఎమ్మెల్యేకు పూలమాలలతో వారి ఇళ్లలోకి పిలుచుకుపోయారు. తమకు నాడు దివంగత నారాయణరెడ్డి ఫలానా పని చేసిపెట్టాడని వారు గుర్తుచేసుకున్నారు.తమకు అన్ని పథకాలు అందుతున్నాయని ముఖ్యమంత్రిగా జగనన్న ను,ఎమ్మెల్యేగా మిమ్మల్ని గెలిపించుకుంటామని ప్రజలు ఎమ్మెల్యేతో ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి,గ్రామసర్పంచ్ నిర్మల,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,తహశీల్దార్ రాజేశ్వరి,ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు,ఏఓ అక్బర్‌బాష,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,మాధవస్వామి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్ణారెడ్డి,దాదిరెడ్డి రాధాక్రిష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ లీలావతి,కో-ఆప్షన్ సభ్యులు బాగాని మాలిక్‌బాష, రామయ్య,అంగం శ్రీనివాసులు,బత్తులరాముడు,ఈర్ల లక్ష్మీ నారాయణ, సీతారాముడు,వడ్ల శివన్న,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,బిటి నాయుడు,వెంకటనాయుడు,గట్టు ఆరిఫ్,ఓం మధు,విఆర్వో బి.వి. రమణారెడ్డి,సచివాలయంసిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో సర్పంచ్ నిర్మల నాయకులు మాధవస్వామి,రామస్వామి,రాధాక్రిష్ణారెడ్డి,జడ్పీటిసి సుంకన్న,మాలిక్‌బాష

# 31న సముద్రాల శ్రీనివాసరావు ప్రమాణస్వీకారము

## కోవెలకుంట్ల కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ సీటు సముద్రాల.శ్రీనివాసరావుకే

**కోవెలకుంట్ల,అక్టోబరు 29,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల కోపరేటివ్ బ్యాంకు(భీమయ్య) చైర్మన్ సీటు తిరిగి అ వంశస్తుడికే చెందాలని ఖాతాదారులు, నాయకులు, ప్రజలకు ముక్త కంఠముతో పలుకడము ఎట్టకేలకు తండ్రి 52 సంవత్సరాల పాటు చైర్మన్‌గా కొనసాగగా నేడు వారసుడైన సముద్రాల శ్రీనివాసరావుకే తిరిగి చైర్మన్ సీటు దక్కుదుంది.వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల పట్టణంలో ప్రభుత్వం బ్యాంకులకు ధీటు ఒక ప్రవేటు బ్యాంకు ఏర్పాటు చేయాలని స్వర్గీయ సముద్రాల నారాయణశెట్టి (భీమయ్య) 1967లో 28మంది సభ్యులతో రూ 5700 షేర్ ధనములో బ్యాంకు ఏర్పాట్లు చేసి దానిని శాకోపఖాఖలుగా విస్థరించ చేసి నంద్యాలో కూడా రెండు బ్రాంచీలు ఏర్పాటు చేశారు. అన స్థాపించిన బ్యాంకు అయనే 52సంవత్సరాల పాటు పోటీ లేకుండా చైర్మన్‌గా కొనసాగారు. నేడు అయన స్వర్గస్తులు కావడముతో ఎన్నికల అనివార్యము కావడముతో వారసుడు శ్రీనివాసరావు రంగ ప్రవేషము చేసి పార్టిలకు అతీతంగా స్థానిక నాయకులందరి చేత సముద్రాల శ్రీనుకే అ సీటు అంటు నామినేషన్ పర్వంలో శ్రీను వెంట నడిచి రాగా చివరకు ఒకరు నామినేషన్ వేసి స్వచ్ఛందముగా విత్ డ్రా చేసుకోవడముతో సముద్రాల వారసుడు శ్రీనుకే సీటు దక్కింది. ఈ నెల 31న అదికారికంగా చైర్మన్‌గా అయన ప్రమాణస్వీకారము చేయనున్నారు. 31న 12గంటలకు సముద్రాల శ్రీనివాసరావు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారము చేయనున్నారు. దీనికి అన్ని ఏర్పాట్లు కూడ పూర్తి చేశారు. మొత్తం మీద తండ్రిని నాటిన బ్యాంకు అనే మొక్కను తనయుడు తన ప్రస్థానము ఇంకా ముందుకు తీసుకుపోవాలని అశిద్దాం.



## అవ్వా పింఛన్ అందుతోందా.. జగనన్న పాలన బాగుందా..

**- రెండో రోజూ 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**



**కౌతాళం, అక్టోబర్29, ప్రభాతవార్త ;** అవ్వా బాగున్నావా... నెలనెలా పింఛన్ అందుతోందా....? మందులు వేసుకుంటున్నావా, ఆరోగ్యం జాగ్రత్త మీ నవడు జగనన్న పాలన బాగుందా అంటూ ఓ వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించారు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి. అందుకు ఆ వృద్ధురాలు జగనన్న వల్లే నేనిలా ఉన్నాను బాబూ ప్రతినెలా ఒకటో తేదీన ఉదయమే డబ్బులు ఇంటికి తీసుకొచ్చి వాలంటరీ ఇస్తున్నారు. నువ్వూ, జగనన్న చల్లగా ఉండాలి అంటూ ఆ వృద్ధురాలు బోసి నవ్వు నవ్వుతూ ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ మేరకు శనివారం మండలంలోని వల్లూరు గ్రామంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ నాయకులు మరిగౌడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎవరెవరికి ఏయే సంక్షేమ పథకాల ద్వారా ఎంతెంత ప్రభుత్వం ద్వారా అందాయో వివరించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా జనగన్న పాలన అందిస్తున్నారని, ఆయనను నిండు మనస్సుతో ఆశీర్వదించమని కోరారు. రాష్ట్రంలో 90 శాతానికి పైగా ప్రజలు ప్రతీ ఇంటి నుంచి ఏదో ఒక లబ్ధి పొందారన్నారు. గతంలో ఇంత పెద్దస్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు, ఆరోపణలు, అడ్డంకులు సృష్టించినా ఒక మహాయజ్ఞంలా సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులందరికీ ఇస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పాలనలో ఏ ఒక్కరికీ పైసా ఇవ్వక్కర్లేదని, అర్హత ఉంటే తప్పకుండా సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాయకురాలు రాధ, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, నాగరాజుగౌడ్, ఆత్రేగౌడ్, మరిగౌడ, కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, శివరామ్, రామన్నగౌడ్, లక్ష్మిరెడ్డి, సమాద్, మాజీ సర్పంచ్ అవతారం, ఆయా శాఖల అధికారులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**బండిఆత్మకూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని పార్నపల్లె గ్రామంలో రేషన్ బియ్యం నిల్వచేశారన్న సమాచారం బండిఆత్మకూరు ఎస్ఐ టి బాబు అధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో నారాయణపురం గ్రామానికి చెందిన గుంత రాము అనే వ్యక్తి చుట్టు పక్కల గ్రామాల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి పార్నపల్లెలో ఓ ఇంట్లో నిల్వ చేసినట్లు సమాచారం అందిందన్నారు. మొత్తం 215 బస్తాలు (బస్తా 50 కేజిలు) రేషన్ బియ్యాన్ని నిల్వ వుంచినట్లు తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేశామన్నారు. సివిల్ సప్లయి అధికారులు పంచానామ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లయి అధకారి శ్రీనివాసులు, విఆర్వో తిరుపాలయ్య, మహిళా పోలీస్ స్వేతా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీతోనే గ్రామాల అభివృద్ధి :ఎమ్మెల్యే

**వెల్దుర్తి,అక్టోబర్29,ప్రభాతవార్త :** వైసీపీ పార్టితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు.శనివారం మండల పరిదిలోని రామళ్ళకోట గ్రామంలో గడప గడపకు వైసీపీ కార్యక్ర మం చేపట్టారు.వైసీపీ అదికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన ప్రతి హామిని తూచ తప్ప కుండా అమలు చేసిన ఘనత మా వైసీపీ ప్రభుత్వందే అన్నారు.నవరత్నాలతో ప్రజలకు ప్ర తి వారికి లబ్ధి జరిగిందన్నారు.ఎటువంటి సిపారుసులతో సంభంధం లేకుండా ఎటువంటి అవినీతితో తావులేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు.ప్రతి పక్షాలు చేసే విమర్శలలో పస లేదన్నారు.మా ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు నచ్చి గ్రామానికి చెందిన టి.డి.పి కార్యకర్త షావది ముని పార్టిలోకి చేరారు.ఎమ్మెల్యే పార్టి క ండువా కప్పి సాదరంగా పార్టిలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నిర్మ ల,నాయకులు మాధవస్వామి,రాధకృష్ణారెడ్డి,రామస్వామి,బి.టినాయుడు,మాలిక్‌బాషా,తది తరులు పాల్గోన్నారు.


## బాలిక అదృశ్యం - కేసు నమోదు

**బేతంచెర్ల,అక్టోబర్29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలపాలపల్లె గ్రామానికి చెందిన చిన్న తిమ్మిగాళ్ల త్రివేణి(16) అనే బాలిక అదృశ్యమైందని తండ్రి మధుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు.శుక్రవారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదని బంధువుల దగ్గర ఆచూకీ కోసం ఆరాతీసినా ప్రయోజనంలేదని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మైనర్ల పేరిట భవనాల నిర్మాణాలకు అనుమతులు ఎట్లా ఇస్తారు?

**- నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గరం గరం**

**నంద్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో మైనార్టీల పేరుతో భవన నిర్మాణాలకు ఎలా అనుమతులిస్తారంటూ దీపావళి టపాసుల వ్యవహారంలో మున్సిపాలిటి ఆదాయానికి గండికొట్టారంటూ కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రసాబసా చేశారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మాబున్నిసా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మొదటగా కౌన్సిల్ అజెండాలోని అంశాలన్నింటిని అమోదించారు. అనంతరం కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలను ఒక్కొక్కటిగా వెలిబుచ్చారు. బాలాజీ కాంప్లెక్స్ పరిధిలో భవనాల నిర్మాణాలకు మైనార్టీల పేరుతో అనుమతులు ఇస్తున్నారంటూ ఇది ఎలా సాధ్యమంటూ కౌన్సిలర్ ఖండేశ్యాంసుందర్‌లాల్ కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. దీనిపై విచారణ జరపాలని డిమాండ్‌చేశారు. బాలాజీ కాంప్లెక్స్‌లో పార్కుజోన్‌లో నిర్మించిన భవనంపై గత కౌన్సిల్‌లోను ఫిర్యాదు చేసినప్పటికి నేటికి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. భవనం ఎదుట ధర్నాచేస్తానని తెలిపారు. నిర్మాణాలు చేపడుతున్న యజమానుల దగ్గర మామూళ్లు ఇవ్వాలని కొంతమంది బెదిరిస్తున్నారని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. ఎన్‌టిఆర్ కాంప్లెక్స్‌లో మిద్దెపైన హోటల్ ఏర్పాటు చేస్తే స్లాబ్ దెబ్బతింటుందని అప్పట్లో హోటల్ మూయించేశారని ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ హోటల్‌కు ఎలా అనుమతులు ఇచ్చారంటూ ప్రశ్నించారు. 1వ వార్డు ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓట్లు వేశారని కౌన్సిల్‌లో టిడిపి అభ్యర్థిని గెలిపించారని 18 నెలలు గడిచినా మా వార్డులో అభివృద్ధికి నోచుకోలేదని కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున పేర్కొన్నారు. పివి నగర్‌లో మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. దేవనగర్‌లో మంచినీరు రెండురోజులకోకసారి వస్తుందని సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ మాబువలి డిమాండ్ చేశారు. 42 వార్డుల్లో అక్రమణల తొలగింపు ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించి పట్టణాన్ని సుందరీకరణగా చేసేందుకు రూ.7 కోట్లతో ప్రణాళికలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి సభకు వివరించారు. పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి కట్టుగా ముందుకు సాగాలని కమిషనర్ కౌన్సిలర్లను కోరారు. కౌన్సిలర్లు తమవార్డులో జరుగుతున్న కుక్కల బెడదల గురించి పందుల బెడద గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ కౌన్సిలర్లు చెప్పిన ప్రతివిషయాన్ని నోట్‌చేసుకున్నామన్నారు. టౌన్ ప్లాన్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు కౌన్సిలర్లకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కోరారు. 25 వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్ పోల్స్ ఏర్పాటులో చైర్మన్ జోక్యం చేసుకోవడం తగదని సభలో పేర్కొన్నారు. స్వపక్షంలో విపక్షం లాగా నేను ప్రశ్నిస్తున్నాని పేర్కొన్నారు. కౌన్సిల్‌లో కౌన్సిలర్లు ఒక న్యాయం, పాత్రికేయులకు ఒకన్యాయమా అంటూ కొంతమంది విలేఖరులు ప్రశ్నించారు. ప్రజలకు, ప్రభుత్వాలకు, అధికారులకు వారధులుగా పనిచేసే పాత్రికేయుల పట్ల కౌన్సిల్‌లో అధికారులు చిన్నచూపు చూడడం తగదని పేర్కొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

## ముగిసిన విత్ డ్రా పర్వము 12 మంది డైరెక్టర్లు ఏకగ్రీవము 31న చైర్మన్ ఎన్నిక



**కోవెలకుంట్ల,అక్టోబరు 29,ప్రభాతవార్త :** కోవెల కుంట్ల కోఅపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల పదవు లకు వేసిన 13 నామినేషన్‌ల్లో ఒక విత్ డ్రా చేసుకోవడముతో మిగతా 12మంది డైరెక్టర్లు ఏకగ్రీవముగా ఎన్నికల కావడము జరిగిందని ఎన్నికల అదికారి లక్ష్మీనారాయణ చెప్పారు.కోవెలకుంట్ల కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల పదవు లలకు కాల పరిమితి ముగియడముతో ఎన్నికలు అనివార్యము కావడము జరిగింది.దీనితో నంద్యాల జిల్లాకలెక్టరు అదేశాల మేరకు ఎన్నికల అదికారి లక్ష్మీనారాయణ నోటిపికేషన్ విడుదల చేసి 27 నామినేషన్‌ల అహ్వానించా రు.దీనితో 12 డైరెక్టర్ల పదవులకు గాను 13మంది నామినేషన్‌లు వేయడము జరిగింది.అయితే ఇందులో ఒకరు అంటే కాల్వ రంగయ్య విత్ డ్రా చేసుకోవ డముతో మిగతా 12మంది డైరెక్టర్లు ఏకగ్రీవము ఎన్నికల కావడము జరిగిందని చెప్పారు.దీనితో 31వ తేది సోమవారము చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నామి నేషన్‌లు స్వీకరించడము జరుగుతుందని చెప్పారు. ఒకే నామినేషన్ వస్తే వెంటనే చైర్మన్ వైస్ చైర్మన్‌లను ప్రకటించడము జరుగుతుందని అయన చెప్పా రు.దీనితో కోఅపరేటివ బ్యాంకు ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



పూజలో పాల్గొన్న ఆదోని ఎమ్మెల్యే సాయి,వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్,జడ్పిటిసి

**ఆలూరు,అక్టోబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిరానున్న అన్నారు. శనివారం పట్టణంలోని కొత్తబస్టాండ్ పక్కన వైకాపా యువ నాయకుడు పచ్చరపల్లి రాఘవేంద్రరెడ్డి, శివశంకర్‌రెడ్డిలు నూతనంగా ప్రారంభించిన అమ్మ హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్,చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షిలు పూజలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలన స్వర్ణయుగంలా ఉందననా న్నరు. అన్ని వర్గాల ప్రజలు న్యాయం చేకూర్చారన్నారు. రాష్ట్ర ప్రజలు మూడేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలను చూసి వైకాపా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్న 2024ఎన్నికల్లో వైకాపా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి బంధువులు,స్నేహితులు,నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో వాహనాల వేలం పాటలు పోలీసుల ఆధ్వర్యంలో - జిల్లా ఎస్పీ

**నంద్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలు బైకులు, ఆటోలు, కార్లు, మొదలైన వాటిని అయా సబ్‌డివిజన్‌పరిధిలో పోలీస్ వారి అధ్వర్యంలో వేలం పాటలు వేయనున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు అయా సబ్‌డివిజన్ కేంద్రాలకు వెళ్ళి వేలం పాటలో వాహనం దక్కించుకున్న వారు పాడిన ధరతో పాటు జిఎస్టీ కూడ చెల్లించాల్సి ఉంటుంది. డోన్, బనగానపల్లె సబ్‌డివిజన్లలో నవంబరు 4,5 తేదిల్లో బైకులు 137, ఆటోలు 6, కార్లు 6 మొత్తం 149 వాహనాలు వేలం వేయనున్నారు. ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలో నవంబరు 7, నందికోట్కూరు పట్టణంలో నవంబరు 8న 131 బైకులు, 10 ఆటోలు, 5 కార్లు మొత్తం 146 వాహనాలు వేలం వేయనున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో నవంబరు 8న బైకులు 61, ఆటోలు 3, కార్లు 3, మొత్తం 67 వాహనాలు వేయనున్నారు. నంద్యాల పట్టణంలో నవంబరు 9న బైకులు 35, ఆటోలు 5, కార్లు 8 మొత్తం 48 వాహనాలు వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అర్హులైన వారు ఈవేలం పాటల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి రూ.2లక్షల ఆదాయం



**బేతంచెర్ల,అక్టోబర్29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్ల లో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.2,00, 590ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం టికెట్లు, లడ్డూప్రసాద విక్రయం,వివిధ దుకాణాల బాడుగలు,కేశఖండన టికెట్లు,విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఈవో తెలిపారు.మద్దిలేటిస్వామి దర్శనానికి వచ్చే భక్తులు కోవిడ్19 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

## జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటిన కర్నూలు విద్యార్థి



**కర్నూలు విద్య, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022 అక్టోబరు 21 నుంచి 23 వరుకు ఏలూరులో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కర్నూలుకు చెందిన బిఎ ద్వితీయ సంవత్సరం విద్యార్థి చంద్రప్పగారి దేవి పాల్గొడం జరిగింది. ఈపోటీల్లో 800 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానంలో నిలిచి వెండిపతకం, 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయస్థానం సాధించి కాంస్యపథకం కైవసం చేసుకోవడం జరిగింది. ఈసందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థినిని ప్రిన్సిపాల్ కళావతి అభిందించారు. విద్యార్థినిని ప్రోత్సహించిన వ్యాయామ విభాగధిపతి వై శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు.